# విద్యుత్ స్మార్ట్ మీటర్ మీ ఇంటికి బిగించకుండా అడ్డుకోండి

**-ప్రభుత్వానికి క్యూఆర్ కోడ్ ద్వారా నిరసన తెలియజేయండి**

**-ఉరవకొండ క్యూఆర్ కోడ్‌ల కరపత్రాలు పంపిణీ చేసిన సీపీఎం**



కరపత్రాలను పంపిణీ చేస్తున్న సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండతో ప్రతిరోజు, ప్రతిగంట, ప్రతి ఇల్లు, ప్రతి మనిషిని శాశ్వతంగా కొల్లగొట్టే అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్ మీ ఇంటికి బిగించకుండా అడ్డుకోండి..తిప్పికొట్టండి..విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పెంపెను వ్యతిరేకించండి..ప్రభుత్వానికి క్యూఆర్ కోడ్ ద్వారా నిరసన తెలియజేయాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను శనివారం ఉరవకొండ పట్టణంలో ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ కరెంటు స్మార్ట్ మీటర్లు పెట్టరాదని, ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని, సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కరెంటు ఛార్జీలు తగ్గిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల్లోనే 15,485 కోట్లు సర్దుబాటు ఛార్జీల రూపంలో భారం వేసిందన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బాటలోనే ఈ ప్రభుత్వం నడుస్తోందని బడా కంపెనీల లాభాలు, అధినేతల జేబులు నింపడంకోసం ప్రజలపై విద్యుత్ బిల్లులు ఎక్కువగా వేస్తున్నారన్నారు. షాపులు, పరిశ్రమలకు యూనిట్‌కు 6పైసలుగా ఉన్న విద్యుత్ సుంకాన్ని 100 పైసలు (రూపాయికి) పెంచారన్నారు. షాపులు, చిన్న పరిశ్రమలకు స్మార్ట్ మీటర్లు పెట్టిన తరువాత రెండు, మూడు రెట్లు కొందరికి 10 రెట్లు బిల్లులు పెరిగాయని గగ్గోలు పెడుతున్నారన్నారు. ఫిర్యాదు చేస్తే ముందు బిల్లు కట్టండి, ఆ తరువాత చూస్తాం అంటున్నారని, ఇప్పుడే ఇలా ఉంటే ఇక భవిష్యత్తు మొత్తం మరింత భారం ఉంటుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర విద్యుత్ చట్టాన్ని సవరిస్తూ నిబంధనలు మార్చేసిందన్నారు. దేశంలోని ప్రతి వినియోగదారుడికి స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్రాలకు ఆదేశించిందన్నారు. విద్యుత్ రంగం మొత్తాన్ని ప్రైవేటు సంస్థలకు దారాదత్తం చేయాలని హుంకుం జారీ చేసిందన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గుడ్డిగా సంతకాలు పెట్టింది వాటిని మారు ్చతామని అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అదేదారిలో నడుస్తోందన్నారు. ఆనాడు స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని చెప్పిన తెలుగుదేశం నేతలే నేడు మీటర్లు ఏర్పాటుకు, నెలవారీ అద్దె వసూలుకు అవకాశమిస్తూ 2025 ఫిబ్రవరి 26న గెజిట్ నంబ్ 921, 922, 924ను విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ వైఖరిపై క్యూఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్‌లో స్కాన్‌చేసి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేష్, మండల నాయకులు సుంకన్న, రామాంజినేయులు, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్నానానికై బాత్‌రూమ్‌లోకి వెళ్లిన ముగ్గురు చిన్నారులకు తీవ్ర అస్వస్థత

**-ఊపిరాడకపోవడంతో స్పృహ కోల్పోయిన వైనం, ప్రభుత్వాసుపత్రిలో చికిత్స**

**ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త**

పట్టణంలోని 10వ వార్డు రంగావీధిలో నివాముండే చేనేత కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు శనివారం స్నానం చేయడానికిగాను బాత్‌రూమ్‌లోకి వెళ్లి తీవ్ర అస్వస్థతకు గురై స్పృహ కోల్పోవడం తీవ్ర కలకలం రేపింది. చిన్నారు ల కుటుంబ



తీవ్ర అస్వస్థతకు గురైన స్రవంతి



అస్వస్థతకు గురైన లలిత

సభ్యులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...ఉదయం స్థానం చేయడం కోసం శిల్ప, స్రవంతి, లలిత అనే ముగ్గురు చిన్నారులు ఇంట్లోని బాత్‌రూమ్‌లోకి వెళ్లారు. అయితే దాదాపు అరగంట సమయం గడిచిపోయినా వారు బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు వారిని పలుకరించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బాత్‌రూమ్ తలపును విరగొట్టి లోపలికెళ్లి చూడగా ముగ్గురు చిన్నారులు స్పృహకోల్ ్పయి పడి ఉండటంతో వారిని వెంటనే స్థానిక ప్రభుత్వాసుప త్రికి తరలించారు. అయితే కొద్ది సేపటికే చిన్నారి శిల్ప పూర్తిగా కోలుకోగా స్రవంతి, లలితలకు వైద్యులు సీపీఆర్ చేసి కాపాడారు. ప్రస్తుతం లలిత కోలుకొంటుండగా స్రవంతిను పర్యవేక్షణలో పెట్టారు. బాత్‌రూమ్‌లో గీజర్ ఉందని గాలి, వెలుతురు వచ్చే సదుపాయం లేకపోగా వేడినీటితో ముగ్గురు ఒక్కసారిగా స్నానం చేయడంతో నీటి ఆవిరితో ఊపిరాడక వారు స్పృహ కోల్పోయి ఉండవచ్చని భావిస్తున్నారు. ఏదిఏమైనా ముగ్గురు చిన్నారులు ప్రాణాపాయం నుండి తప్పించుకొని కోలుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఎంపీటీసీలకు గౌరవ వేతన బకాయిలు చెల్లించండి

**అమరాపురం జూలై 12 ప్రభాతవార్త**



ఎంపీటీసీ హనుమంతరాయ దృశ్యం

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మండల ప్రజా పరిషత్ ఎంపీటీసీలకు రెండు సంవత్సరాల నుండి రావలసిన గౌరవ వేతన బకాయిలను చెల్లించడానికి ప్రత్యేక చర్యను తీసుకోవాలని మద్దనకుంట ఎంపీటీసీ హనుమంతరాయప్ప ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఎంపికైన మండల పరిషత్ సభ్యులకు గత రెండు సంవత్సరాలుగా రావలసిన వేతనాలు ప్రభుత్వం మంజూరు చేయకపోవడం దారుణం అన్నారు.గత ప్రభుత్వం లో ఏడాది, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా ఎంపిటిసిలకు రావలసిన వేతనాలు మంజూరు కాలేదని ఆయన పేర్కొన్నారు. అనేకసార్లు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో కూడా గౌరవ వేతనాలకు సంబంధించిన విషయం పై అధికారుల దృష్టికి తీసుకొచ్చినా కూడా ఫలితం లేకపోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు అందించే విధంగా ఉన్నతాధికారులను ఆదేశించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎంపీటీసీలకు రావలసిన రెండు సంవత్సరాల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పాదయాత్రలో పారిశుద్ధ్య సమస్యను రెండు గంటల్లోనే పరిష్కరించిన మంత్రి



యంత్రాలతో చెత్తను తరలిస్తున్న దృశ్యం

**ధర్మవరం, జూలై 12 (ప్రభాతవార్త)**

ధర్మవరం పట్టణంలోని 18వ వార్డు గాంధీనగర్‌లో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తన పాదయాత్రను కొనసాగించారు. ప్రజల మధ్య నడుచుకుంటూ వెళ్లిన మంత్రి గారు స్థానికుల నుండి సమస్యలు నేరుగా విన్నారు. వార్డులోని మహిళలు మరియు కాలనీవాసులు, రైల్వే గేట్ సమీప ప్రాంతంలో చెట్లు, చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసన వ్యాపించడం, దోమల తీవ్రత పెరగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి గారితో వాపోయారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, రెండు గంటలలోపు అక్కడ జెసిబి వాహనం పంపించి చెత్తను పూర్తిగా తొలగింపజేశారు. ప్రజల ఆరోగ్యం తమకు ముఖ్యమని, ఇలాంటి సమస్యలను నిర్లక్ష్యం చేయబోమని మంత్రి గారు స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలో పార్కను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా వచ్చిన ప్రజా విజ్ఞాపనను గంటల వ్యవధిలోనే పరిష్కరించినందుకు మంత్రిగారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ - ప్రజల ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యత అని ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే దాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

# మొహరం వేడుకల్లో ఇద్దరి మధ్య ఘర్షణ...!

**ఒకరికి గాయాలు, ఇద్దరిపై కేసు నమోదు...!**

**ధర్మవరం,జూలై 12 (ప్రభాతవార్త)**

పట్టణంలోని టీచర్స్ కాలనీలో పీర్లచావిడి గుండం వద్ద డ్రమ్ము సక్రమంగా కొట్టాలని చెప్పినందుకు ఓ వ్యక్తిపై మరోఇద్దరు వ్యక్తులు దాడి చేసిన సంఘటన శుక్రవారం రాత్రిజరిగినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాల మేరకు... టీచర్స్ కాలనీలో బాషా అగ్నిగుండం వద్ద వన్నూర్, నరేష్ లు డ్రమ్స్ సరిగా కొట్టలేదని సరిగా కొట్టాలని చెప్పినందుకుఖీ అది మనసులో పెట్టుకుని వారు శుక్రవారం రాత్రి బాషాపై కర్రలతో దాడిచేశారు. భాషా కు గాయాలు కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.బాషా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ తెలి పారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



మృతుని కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న టిడిపినాయకులు

**వజ్రకరూరు జూలై 12 ప్రభాతవార్త**

మండలంలోని చాబాల గ్రామంలో శనివారం టిడిపి కార్యకర్త పూసల ఉజ్జినప్ప(55 ) అనారోగ్యంతో మృతి చెందాడు. మట్టి ఖర్చులకోసం పదివేల రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు స్థానిక టిడిపి నాయకులు అందజేసి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో చల్ల అనంత, కామాటం శ్రీనివాసులు, కేదార్నాథ్ స్వామి, చాబాల ఈశ్వరయ్య, బోయ సుధాకర్, మనీ కిరణ్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఏఎన్ఎంగా జ్యోతి

**వజ్రకరూరు జూలై 12 ప్రభాతవార్త**

మండలంలోని వెంకటాంపల్లి గ్రామంలోని ప్రజలకు సేవలు అందించినందుకు గాను జిల్లా వైద్యాధికారిని దేవి చేతుల మీదుగా ఉత్తమ ఏఎన్ఎం అవార్డును స్వీకరించినట్లు జ్యోతి తెలిపారు.మాత శిశు సంరక్షణ కార్యక్రమాలు, గర్భవతులకు, బాలింతలకు, 5సంవత్సరాల




జిల్లా వైద్య అధికారి దేవి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఏఎన్ఎంజ్యోతి

పిల్లలకు వ్యాధి నోరోధక టీకాలు అందించడం, ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసావాలు జరిగేటట్లు కృషి చేసినందుకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించినందుకు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఏఎన్ఎంగా ఎంపిక చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో శనివారం ఉత్తమ అధికారులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టాటికల్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, డెమో అధికారులు త్యాగరాజు, గంగాధర్ హాజరయ్యారు. వారి చేతుల మీదుగా ప్రశంస పత్రం, నగదు అవార్డు ను అందుకున్నారు. మండల వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, తోటి వైద్య సిబ్బంది ప్రోత్సాహంతోనే ఈ అవార్డు ను అందుకున్నానన్నారు. ఇది తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు.వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి డాక్టర్ సర్దార్ వలి, సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, సూపర్వైజర్ సుశీలమ్మ, నాగ శంకర్, పలువురు ఏఎన్ఎంలు ఆమెను అభినందించారు.

# లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నందు తొలి ఏకాదశి పూజలు

**అమరాపురం జులై 12 ప్రభాతవార్త**



మ్తండల పరిధిలో తమ్మడేపల్లి చలవాది కట్టేమనెకు చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు తొలి ఏకాదశి పూజలు శనివారం ఆంధ్ర కర్ణాటక ప్రాంతానికి చెందిన చలవాది కట్టెమనే కు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి ఊరేగింపుగా ఈరగారర దేవాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద ద్వజారోహణం, దీపోత్సవం, మహా మంగళ హారతి కార్యక్రమం తో పాటు దాతలు మరియు కమిటీ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు మల్లికార్జున స్వామి,జయరామప్ప, తిప్పే స్వామి, ప్రకాష్ తదితరులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

**గుత్తి, జూలై 12 ప్రభాతవార్త**



డ్రైవర్ మృతి చెందిన దృశ్యం

44వ జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మునీర్ (55) మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఇండియా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు పంచర్ కావటంతో కరటికొండ శివారు ప్రాంతంలో డ్రైవరు టైరు మారుస్తున్నాడు. ఆ సమయంలో గుర్తుతెలియని వాహనం అతన్ని ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ అతను మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చంద్రబాబు సంక్షేమం అభివృద్ధి తోనే సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం- ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్ జులై 12 ప్రభాతవార్త,**



ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం మడకశిర నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఉత్సాహంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమాన్ని మడకశిర నియోజకవర్గం, రోళ్ళ మండల కేంద్రంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు ఏమేమి చేసిందో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ సవ్యంగా అందుతున్నాయా, లేదా? అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ఎమ్మెల్యే అడుగులో అడుగులు వేస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ ఈరన్న, మార్కెట్ యాడ్ చైర్మన్ కృష్ణమూర్తి,క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జులు, మాజీ జెడ్పిటిసిమాజీ ఎంపీపీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# చురుకుగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**అగళి, జులై 12 ప్రభాతవార్త**



ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

అగళి మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం చురుకుగా జరుగుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూరితచేసుకున్న సందర్భంగా చేసిన పనులు, సంక్షేమ కార్యక్రమాల తోపాటు చేయబోయే పనుల గురించి ఇంటింటికీ కరపత్రాల రూపంలో పంపిణీ చేస్తున్నారు. ఆలూడి గ్రామంలో నాయకులు నరసింహమూర్తి, నరసింహరాజు, గిరీష్, మాజీ సర్పంచు లింగరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ కరపత్రాలను అందజేశారు.

# ఆరు అదనపు గదుల నిర్మాణానికి 1.22 కోట్లు మంజూరు

**- ప్రారంభమైన పనులు**

**అగళి, జులై 12 ప్రభాతవార్త**



పనులు జరుగుతున్న దృశ్యం

అగళి కెజిబివి పాఠశాలలో డార్మెంటరీ ఆరు అదనపు గదుల నిర్మాణానికి 1.22కోటు ఉల మంజూరు అయినట్లు సర్వశిక్ష అభియాన్ ఇంజినీర్ తెలిపారు. కింద, పైన మూడు మూడు గదులతోపాటు మరుగుదొడ్లను కూడా నిర్మిస్తామని, ఇప్పటికే పనులను ప్రారంభించామని తెలిపారు. ముఖ్యంగా కెజిబివి పాఠశాలలో బాలికలు ఇంటర్మీడియెట్ వరకు ప్రభుత్వం విద్యాబోధన అందిస్తోంది. ముఖ్యంగా ఈ గదులు ఇంటర్మీడియెట్ విద్యార్థుల కొరకు మంజూరు అయ్యాయని, సత్వరమే పనులను పూర్తి చేసి ఆ పాఠశాలకు అప్పగిస్తామని తెలిపారు.

# జనరేటర్ కి వెల్డింగ్ చేస్తుండగా చెలరేగిన మంటలు

**ఆర్పి పెను ప్రమాదాన్ని తప్పించిన పోలీసు అధికారులు**

**కొత్తచెరువు జూలై 12 ప్రభాతవార్త.**



జనరేటర్ లో చెలరేగిన మంటలు ఆర్పుతున్న పోలీసు అధికారులు

కొత్తచెరువు తాసిల్దార్ కార్యాలయం సమీపంలో శనివారం అనంతపురం నగరానికి చెందిన అశోక్ అనే వ్యక్తి ప్రణయ్ పవర్ సిస్టం కు చెందిన పెద్ద జనరేటర్ కి వెల్డింగ్ చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెల్లరేగాయి స్థానికులు హుటాహుటిన రోడ్డులో ఉన్న పెద్ద జనరేటర్ ను పక్కకు చేర్చడం జరిగింది ఈ క్రమంలో శనివారం కేశా పురం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని ముగించుకొని వస్తున్న సమయంలో కొత్తచెరువు సీఐ జీఎం శంకర్ తమ సిబ్బంది వీర నాయక్ భాస్కర్ తదితరులు వెంటనే గమనించి పెద్ద ఎత్తున చెలరేగిన మంటలను సర్వీస్ సెంటర్ కు తీసుకువెళ్లి మంటలు ఆర్పడం తో చుట్టుపక్కల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు స్పందించిన తీరును ప్రజలు ప్రశంసించారు

# ఘనంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**మడకశిర జులై 12 ప్రభాతవార్త:**



సుపరిపాలన కరపత్రాలను పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

మడకశిర ఎమ్మెల్యే టిటిడి పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆదేశాల మేరకు మడకశిర పట్టణ పరిధిలోని 199 బూత్ 19వ 20వార్డు ల యందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి సుపరిపాలనపై ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి మడకశిర నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ బేగర్ల రవి యూనిట్ ఇన్చార్జి గోపాల్ తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గుత్తిలో రైల్వే బోర్డు సభ్యుడు వి.పి సింగ్ విస్తృత పర్యటన

**గుత్తి, జూలై 12 ప్రభాతవార్త**



ల్యాబ్‌ను రైల్వే బోర్డ్ సభ్యుడు విపి సింగ్ ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తిలో శనివారం కేంద్ర రైల్వే బోర్డు సభ్యుడు విజయ్ ప్రతాప్ సింగ్ విస్తృతంగా పర్యటించి పలు ప్రారంభోత్సవాలు, తనిఖీల్లో పాల్గొన్నారు. వ్యాప్ టెక్ సంస్థ తమ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం



షెడ్డును తనిఖీ చేస్తున్న దృశ్యం

లక్షలాది రూపాయల విలువైన 50 కంప్యూటర్లను అందచేశారు. బోర్డు సభ్యుడు వి.పి సింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు ఈ ల్యాబ్‌ను ఉపయోగించుకొని అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం అదే సంస్థ చెట్నేపల్లి, వెంగన్నపల్లి మధ్య నిర్మించిన చెక్‌డ్యాంను ఆయన ప్రారంభించారు. ప్రజలు, రైతుల సౌకర్యార్థం మండల వ్యాప్తంగా 50 చెక్‌డ్యాంలను సంస్థ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టడం హర్షనీయమన్నారు. అనంతరం ఆయన గుత్తి రైల్వే ఎలక్ట్రికల్ షెడ్‌ను తనిఖీ చేశారు. రైల్వే శాఖలో స్థానిక షెడ్డుకు ప్రత్యేక ప్రాధాన్యత వుందన్నారు. కార్మికుల నైపుణ్యతను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్‌గుప్తా, సీనియర్ డిఎంఇ ప్రమోద్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడుయాదవ్, వ్యాప్ టెక్ సంస్థ ప్రతినిధి రజనీష్, హెచ్ఎం సుంకన్న, పలు విభాగాల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిలోనే ప్రజాదరణ పొందింది

**-ఇంటింటికి సంక్షేమాలు అందించాం...తొలి అడుగుతో మీ ముందుకు వచ్చాం -ఇంటింటి ప్రచారంలో మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి**

**గోరంట్ల, జూలై 12 ప్రభాతవార్త**



సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మాజీ ఎంపిపి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలోనే ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించి మీ ముందుకు వచ్చామని గోరంట్ల మండలం మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి పేర్కొన్నారు. గోరంట్ల పట్టణంలోని 1వవార్డు పరిధిలోని ఒకటవ బ్లాకు, రెండవ బ్లాకు ప్రాంతాల్లో శనివారం



తొలి అడుగు కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలతో ఇంటింటి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆమెతో పాటు మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్, ఆ ప్రాంత వార్డు మెంబర్ లక్ష్మీ నాగరాజు, రామచంద్ర, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ మల్లాపల్లి నరేష్‌యాదవ్, ఉమర్‌ఖాన్, కురవ మల్లికార్జున, నాగమణి, స్థానిక బూత్ కన్వీనర్ చంద్ర, కో కన్వీనర్ కలీం, యూనిట్ ఇన్‌చార్జ్ చంద్ర, ఆకుల చలపతి పాల్గొన్నారు. ఇందులో భాగంగా మొదటి వార్డులోని వాసవి గుడి వెనుక ప్రాంత విధుల్లో విద్యాధరణితో పాటు గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, రామచంద్ర, రుషభ, చాంద్‌బాషా, నరేష్ తదితరులు కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలను స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమానుల్లా, జయకృష్ణ, తిప్పరాసుపల్లి రాజా, కసిరెడ్డిపల్లి శంకర, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి మంత్రి సవిత

**రొద్దం. జూలై 12 ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన రొద్దంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొంటారని మండల కన్వీనర్ నరహరి ఒక ప్రకటనలో తెలియజేశాడు ఈ సందర్భంగా మధ్యాహ్నం రెండు గంటలకు రొద్దం పెద్ద ఆంజనేయస్వామి దేవాలయం నుండి ఈ కార్యక్రమం మొదలుపెట్టి ఇంటింటికి వెళ్లి వారికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తెదేపా కార్యకర్తలు నందమూరి అభిమానులు మండల పంచాయతీ కన్వీనర్లు బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది

# ఆస్తి విభేదాలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**గుత్తి, జూలై 12 ప్రభాతవార్త**



వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన దృశ్యం

నియోజకవర్గంలోని పాత కొత్తచెరువు గ్రామానికి చెందిన విగ్నేష్ అనే వ్యక్తి గుత్తి చెరువు కట్ట వద్ద క్రిమి సంహారకమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇతడు ఆస్తి విభేదాల కారణంగా ఈ అఘాయిత్యానికి ఒడి కట్టినట్లు తెలుస్తోంది. స్థానికంగా చికిత్స అనంతరం అతన్ని మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గుత్తిలో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం

**గుత్తి, జూలై 12 ప్రభాతవార్త**



కార్మిక సంఘం నేతలు ప్రచారం చేస్తున్న దృశ్యం

గుత్తి రైల్వే ఇనిస్టిట్యూట్ ఎన్నికలను పురస్కరించుకొని శనివారం దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రైలు ఇంజన్ గుర్తుకు ఓటు వేసి కార్యదర్శిగా వేణుగోపాల్, కోశాధికారిగా పవన్‌తో పాటుగా సభ్యులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కుల్లాయప్ప, సుభాష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

తాడిపత్రిటౌన్, జూలై 12 ప్రభాతవార్త



సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేస్తున్న కౌన్సిలర్ రేష్మపర్వీన్

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని 27వవార్డు కౌన్సిలర్ రేష్మపర్వీన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని 27వవార్డు ఆసుపత్రిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రేష్మపర్వీన్ ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం జరిగింది. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, పెంచిన పెన్షన్ల పంపిణీ, దీపం పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం వంటి పథకాల అమలు గురించి ప్రజలకు వివరించారు.

## ఘనంగా కామ్రేడ్ వెంగమనాయుడు వర్ధంతి

తాడిపత్రిటౌన్, జూలై 12 ప్రభాతవార్త



వెంగమనాయుడు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రి పట్టణ సమితి సిపిఐ పార్టీ కార్యాలయంలో శనివారం కామ్రేడ్ పి.వెంగమ నాయుడు 28వ వర్ధంతిని తాడిపత్రి పట్టణ సిపిఐ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ పట్టణ సమితి కార్యదర్శి చిరంజీవియాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షపాతి, తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం నీతి నిజాయితీగా కమ్యూనిస్టు పార్టీకి పని చేసిన కామ్రేడ్ వెంగమనాయుడు సేవలు మరువలేనివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు, శ్రీరాములు, నాగేంద్ర, సూరి, రమణ, నాగార్జున, అబ్రహం, శీనా, రంగస్వామి, సంజీవులు, అబ్దుల్ పాల్గొన్నారు.

అమడగూరు 1. ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

వేగవంతంగా ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పనులు

అమడగూరు, జూలై 12 ప్రభాతవార్త

అమ్మడుగురులోని బస్టాండ్ కూడలి వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచు షబ్బీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆధ్వర్యంలో అమడగూరు మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఇండ్లూరి లచ్చి, తిరుపతయ్య, సానేవారిపల్లి రాజారెడ్డి, ఉంగరాల లక్ష్మీపతి, యూత్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామాలయంలో ప్రత్యేక పూజలు

అమడగూరు, జూలై 12 ప్రభాతవార్త




పూజల్లో పాల్గొన్న భక్తులు

మండలంలోని ఏ.కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో వెలసిన శ్రీసీతారామలక్ష్మణఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన వల్లీపి శ్రీరాములు కుటుంబసభ్యులు స్వామివారికి నూతన వస్త్రాలను అందచేశారు. స్వామివారికి అర్చకులు గురుదత్తుస్వామి అభిషేకాలు నిర్వహించి, నూతన వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు పంచామృతం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లీపి వెంకటస్వామి కుటుంబసభ్యులు, వల్లీపి వెంకటమ్మ, వల్లీపి అనితా, డేవిడ్, సాయి, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో శ్రీరంగనాథుడు

తాడిపత్రిరూరల్, జూలై 12 ప్రభాతవార్త



తాడిపత్రి మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి శనివారం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్రకుమార్ శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించి అనంతరం జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## 22న బహిరంగవేలం

పెద్దపప్పూరు, జూలై 12 ప్రభాతవార్త



శ్రీఅశ్వర్థనారాయణస్వామి

పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వర్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కు, టెంకాలు విక్రహించుకునే హక్కు, కొబ్బరిచిప్పలు ప్రోగు చేసుకునే హక్కు, హోటల్ నిర్వహణ హక్కుకు సంబంధించి ఈ నెల 22వతేదీ మంగళవారం ఉదయం దేవస్థానం ఆవరణలో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది అక్టోబర్ 16 నుండి 2026 అక్టోబర్ 15వతేదీ వరకు (విడిదినాలు, మాఘమాసం మినహాయించి) తలనీలాలు ప్రోగుచేసుకునే హక్కు కొరకు 50 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. అలాగే ఈ ఏడాది ఆగస్టు 23 నుండి 2026 ఆగస్టు 22వతేదీ వరకు (విడిదినాలు, మాఘమాసం మినహాయించి) టెంకాయలు విక్రయించుకునే హక్కు కొరకు 50 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. అదేవిధంగా ఈ ఏడాది ఆగస్టు 10 నుండి 2026 ఆగస్టు 9వతేదీ వరకు (విడిదినాలు, మాఘమాసం మినహాయించి) కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకునే హక్కు కొరకు 10 వేల రూపాయల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. హోటల్ నిర్వహణకు సంబంధించి ఈ ఏడాది సెప్టెంబర్ 1 నుండి 2026 ఆగస్టు 31వతేదీ వరకు (విడిదినాలు, మాఘమాసం మినహాయించి) 10 వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఇఒ తెలియచేశారు.

## తాడిపత్రి రైల్వేస్టేషన్‌లో ఆగని రైళ్లను, రద్దు అయిన రైళ్లను పునరుద్ధరించండి

-కేంద్ర సహాయ మంత్రికి విన్నవించిన బిజెపి నాయకులు



కేంద్ర మంత్రికి వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

తాడిపత్రిటౌన్, జూలై 12 ప్రభాతవార్త

గుంతకల్లు పట్టణంలో రోజ్ గార్ మేళాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను తాడిపత్రి పట్టణానికి చెందిన బిజెపి జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్, రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడిపత్రి రైల్వేస్టేషన్‌లో ఆగని రైళ్లతో పాటు కుంభమేళా సమయంలో నిలిపివేసిన రైళ్లను పునరుద్ధరించాలని కోరుతూ వారు మంత్రికి వినతిపత్రం అందచేశారు. తాడిపత్రి ప్రాంతంలో అనేక పరిశ్రమలు, పర్యాటక ప్రాంతాలు, అనేక పంటల ఎగుమతిలో తాడిపత్రి రైల్వేస్టేషన్ ముందంజలో వుందని, తాడిపత్రి ప్రాంతం నుండి అనేక ప్రాంతాలకు ఎగుమతులు జరుగుతుంటాయని, తాడిపత్రి నుండి నిత్యం వేలాదిమంది రైల్వే ప్రయాణం చేస్తుంటారని ఆయనకు తెలియచేశారు. ఇందుకు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలియచేశారు.

## కామ్రేడ్ వెంగమనాయుడుకు ఘన నివాళి



వెంగమనాయుడు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యాడికి, జూలై 12 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీలో కామ్రేడ్ వెంగమనాయుడు 28వ వర్ధంతిని సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, సిపిఐ నాయకులతో కలిసి కామ్రేడ్ వెంగమనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాలు కార్మికులు కూలీల పక్షాన, పేద ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు పోరాటాలు చేశారన్నారు. నిత్యం కమ్యూనిస్టు పార్టీ కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొని నిరుపేదల ఇంటి స్థలాల కోసం ముందుండి పోరాడి ఇప్పించిన ఘనత కామ్రేడ్ వెంగమనాయుడుకే దక్కుతుందన్నారు. ఆయన ఆశయాలను పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓబిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య, జూటూరు బషీర్, గరిడి శివన్న, రామయ్య, వెంకటయ్య, చౌడప్ప, బాలచౌడయ్య, పల్లా కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, స్టాంప్ రైటర్ జూటూరు అబ్దుల్‌రజాక్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సిపిఐ పట్టణ కార్యదర్శి కుల్లాయిరెడ్డి, సిపిఐ నాయకులు వెంకటస్వామి, మాబు, సిపిఐ నాయకులు, వెంగమనాయుడు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కొండకిందవీధి కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

యాడికి, జూలై 12 ప్రభాతవార్త

యాడికి పట్టణంలోని కొండకిందవీధికాలనీలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే జె.సి.అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు 68వ బూత్ పరిధిలో బూత్ కన్వీనర్ బొట్టు శేఖర్, బూత్ ఇన్‌చార్జ్ పామిశెట్టి గోపి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సుపరిపాలన గురించి, అలాగే ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి గురించి ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగినది, గత ప్రభుత్వంలో యాడికి పట్టణ ప్రజలు తాగునీటికి చాలా ఇబ్బంది పడేవారని జె.సి అశ్మిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి యాడికి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారని ఇందుకు ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురాజ్, సెల్ పాయింట్ చాంద్‌బాషా, ఫైబర్ చందు, వెంకటేష్, కేశవ, నంద్యాల రంగ స్వామి, యాడికి పొట్టి రవి, కోట షెక్ష, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో ఘటన

- ఒకరికి గాయాలు

తనకల్లు, జూలై 12 ప్రభాతవార్త

తనకల్లు మండలం సదుం గ్రామంలో మొహరం పండుగ సందర్భంగా శుక్రవారం రాత్రి జరిగిన ఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. తనకల్లు మండలం సున్నంపల్లివాండ్లపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ అతని మిత్రులు మొహరం ఉత్సవాలను వీక్షించేందుకు సదుం గ్రామానికి వెళ్లారు. భాస్కర్ మూత్ర విసర్జనకు వెళ్లేటప్పుడు అక్కడే వున్న నల్లచెరువు మండలం దేవరింటిపల్లికి చెందిన ఇస్మాయిల్ అనే వ్యక్తికి భుజాలు రాసుకున్నాయన్న విషయమై గొడవ జరిగింది. ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా ఇస్మాయిల్ అక్కడే వున్న కట్టెతో భాస్కర్‌పై దాడి చేయగా అతనికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం జరగడంతో భాస్కర్‌ను బెంగళూరులోని సైంట్ జాన్స్ హాస్పిటల్‌కు తరలించగా ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా వుంది. ఈ సంఘటనపై భాస్కర్ తండ్రి పూజారి వెంకటచలపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోపి తెలిపారు.

## 14న సంకటహర చతుర్థి వేడుకలు


తాడిపత్రిటౌన్, జూలై 12 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శ్రీశివసాయిమందిరంలో ఈ నెల 14వతేదీ సోమవారం ఉదయం 6 గంటలకు సంకటహర చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని శ్రీవరసిద్ధివినాయకునికి అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పెద్దఎత్తున భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి విఘ్నేశ్వరుడు, సాయినాథుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మాజీ ఎంపీపీ సతీమణికు నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

-వైఎస్సార్‌సీపీ నేత ఆలేరి రాజగోపాల్‌రెడ్డికు పరామర్శ

ఉరవకొండ, జూలై 12 ప్రభాతవార్త



ఆలేరి విజయలక్ష్మి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కణేకల్లు మండలం గరడచేరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజ గోపాల్‌రెడ్డి సతీమణి దివంగత ఆలేరి విజయలక్ష్మికు ఉరవ కొండ వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆలేరి విజయలక్ష్మి ఇటీవలే మరణించగా ఆమె వైకుంఠ సమారాధన కార్యక్రమం శనివారం వారి స్వగ్రామంలో జరుగగా వారు హాజరయ్యారు. ఆమె చిత్రపటంవద్ద నివాళులర్పించి ఆలేరి గోపాల్‌రెడ్డిను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ ఎం.నరసింహులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు నాయకులు

అమరాపురం జూలై 12 ప్రభాతవార్త



పరిశీలిస్తున్న అధికారులు, నాయకుల దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు సుపరిపాలనలో ఏడాది తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించడానికి విచ్చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామీలు గత రెండు రోజుల క్రితం పర్యటించడం. స్థానిక నాయకులు ప్రజల విన్నపం మేరకు పడితే చాలు బురద మయంగా బస్టాండ్ ఏర్పడుతుందని సిసి రోడ్డు నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే, ఎంపీ ,మాజీ ఎమ్మెల్సీలకు విన్నవించడంతో 50 లక్షల రూపాయలు నిధులు ఎంపి గ్రాండ్ కింద మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ ఆదేశాల మేరకు ఇంజనీర్ నాగన్నలు, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, మాజీ టిడిపి మండల కన్వీనర్ గణేష్, స్థానిక నాయకులు సమక్షంలో బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీర్ మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంతంలో సిసి రోడ్ ఏర్పాటుకు ఎస్టిమేషన్ వేసి పనులు మంజూరు చేసి సీసీ రోడ్డు నిర్మాణం చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## 16న ఎమ్మెల్యే ఎంపీ మాజీ ఎమ్మెల్సీల పర్యటనను విజయవంతం చేయండి.

అమరాపురం జూలై 12 ప్రభాతవార్త



సమావేశమైన దళిత నాయకులు దృశ్యం

మండల కేంద్రం లోని అంబేద్కర్ స్మృతి వనం నందు శనివారం దళిత ముఖ్యనాయకులు సమావేశమైనారు .ఈ సందర్భంగా దళిత నాయకులు జయకుమార్, నారాయణ, పి ఆర్ నరసింహమూర్తి, కెన్చప్ప, జె కె మూర్తి, ఆటో తిప్పయ్య, చెన్నప్ప, దేవరాజు, సెకునప్ప, నాగరాజు, నవీన్ కుమార్, హనుమంతరాయ, మూర్తి, సిద్దేష్ తదితరులు ప్రత్యేకంగా ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ అంబేద్కర్ స్మృతి వనంనకు ప్రహరీ గోడ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు .కావున నాయకులు ,కార్యకర్తలు, దళిత సోదరులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గోవుల అక్రమ రవాణా అరికట్టాలి- విశ్వహిందూ పరిషత్



సమావేశంలో విశ్వహిందూ పరిషత్తు సభ్యులు

గుమ్మగట్ట జూలై 12 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలోని సంతాన వేణు గోపాల స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్తు సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధ్యక్షుడు దేవరెడ్డిపల్లి రాజేష్ మాట్లాడుతూ బుధవారం రోజు అనగా జూలై 9వ తేదీన పట్టణం నందు అక్రమంగా కబేలకు తరలిస్తున్న ఏడు గోవులను 10 ఎద్దులను విశ్వ హిందూ పరిషత్ సభ్యులు సనాతన హిందూ సేవాసమితితో కలిసి రాయదుర్గం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి దగ్గర అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేయడం అందరికీ తెలిసిన విషయమే. ఈ విషయమై పోలీసు వారు తక్షణమే స్పందించి వాటిని స్వాధీన పరుచుకొని ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని అక్రమ రవాణా చేస్తున్న వారిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. గోవులను గోశాలకు తరలించడం జరిగింది. తక్షణమే స్పందించిన పోలీసులను విశ్వహిందూ పరిషత్ ప్రత్యేకంగా అభినందిస్తున్నది. అక్రమ రవాణాను అడ్డుకున్న విషయం పట్టణంలో సంచలనమే అయిన అక్రమ రవాణా మాత్రం ఇదే మొదటిసారి కాదని రాయదుర్గం పట్టణం గుండా ప్రతి వారం కొన్ని ట్రక్కులు యతెచ్ఛగా తరలి వెళ్తున్నట్లు పరిషత్తుకు సమాచారం అందింది. ఈ అక్రమ రవాణా ముఠాకు స్థానికులు కూడా కొంతమంది అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియ వచ్చింది. అక్రమ రవాణాలను అడ్డుకున్న కార్యకర్తలపై కొంతమంది స్థానికులు ట్రక్కును వదిలేయాలని తీవ్ర ఒత్తిడి చేయడం ఆశ్చర్యం కలిగించింది. అంతేకాకుండా ఈ ట్రక్ ఒకటే కాదని మీకు చేతనైతే మిగిలిన ట్రక్కులను కూడా అడ్డుకోవాలని ఆవి యథావిధిగా ప్రతివారం తరలి వెళ్తాయని బహిరంగంగా సవాలు విసరడం జరిగింది. కావున విశ్వ హిందూ పరిషత్ పోలీసు వారినిఈ అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొని వారికి కఠినమైన శిక్షలు పడేలా చూడాలని కోరుతున్నది. ఈ సందర్భంగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని గో అక్రమ రవాణాను అడ్డుకొని అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించి పోలీసులకు మరియు విశ్వ హిందూ పరిషత్ సభ్యులకు సమాచారం అందించి గోమాతను రక్షించే కార్యక్రమం లో మీరు కూడా భాగస్వాములు కావాలని విశ్వ హిందూ పరిషత్ మీయందు విన్నవించుకుంటున్నది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు దేవి రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి మద్దిలేటి సత్యనారాయణ, కోశాధికారి మాదూగొండే మల్లికార్జున, పరిషత్ గోరక్షక దళం కన్వీనర్ కేడిమి ప్రశాంత్, మఠమందిర్ ప్రముఖ పెర్మి శ్రీనివాసులు, సనాతన హిందూ సేవాసమితి అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి తీవిగి వెంకటేషులు, కమిటీ మెంబర్ అంజన్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏడాది పాలనలోనే 90 శాతం హామీలను అమలు చేశాం

- సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే కందికుంట



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్

కదిరి, జులై 12 ప్రభావార్త

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 90 శాతం మొదటి ఏడాదిలోనే అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కిందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలో 18వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులోకి ప్రవేశించగానే వార్డు ప్రజలు పూల వర్షం కురిపిస్తూ హారతులు పలుకుతూ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారమయ్యే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రబభుత్వం అధికారం చేపట్టిన రోజే పెన్షన్లను పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకం చేయడంతోపాటు, మూడు నెలల పెన్షన్ పెంచడంతోపాటు రూ.3వేల పెన్షన్‌ను 4వేలు, రూ.7వేలు అందజేసి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా డిఎస్సీ, ఉచిత గ్యాస్ సిలెండర్, తల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటున్నారో వారికి ఒక్కొక్కరికి రూ.15వేలు జమా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15 నుంచి ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. ముస్లిం మైనార్టీలకు దేశ:లో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇమామ్, మౌజాంలకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూసి వారి సంక్షేమాన్ని విస్మరించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ ప్రభుత్వ భూమిలో జెండాలు పాతిన సిపిఎం పార్టీ



జెండాలు పాతుతున్న సిపిఎం నాయకులు

కదిరి, జులై 12 ప్రభాతవార్త

నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలతో కలిసి ప్రభుత్వ భూమిలో శనివారం ఆ పార్టీ నాయకులు జెండాలు నాటారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ అధ్యక్షులు జిఎల్ నరసింహులు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అమిన్ నగర్, న్యూ అమిన్ నగర్ పరిధిలోని పేదలకు స్థలాలు ఇవ్వాలని సైదాపురం పొలం సర్వే నెంబర్ 294లో పేదలతో కలిసి జెండాలు నాటామన్నారు. ఐదు నెలల నుంచి ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపట్టి దరఖాస్తులు కూడా అందజేసినప్పటికీ అధికారుల్లో చలనం లేదన్నారు. రోజువారి కూలీ డబ్బులతో కుటుంబాలను పోషించుకోవడం భారంగా ఉందని, ఇంటి అద్దెలు చెల్లించుకోలేక ఇబ్బంది పడుతున్న పేదలకు కూటమి ప్రభుత్వ హయాంలో స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాంబశివ, బాబ్జాన్, రామ్మోహన్, నారాయణ, ముస్తక్, రఫీ, ఉదయ్, మహిళలు గాయత్రి, సాధియా, అంజినమ్మ, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో డివిఎంసి మెంబర్ మృతి






మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు, ఆరుద్ర శ్రీనివాసులు (ఫైల్‌ఫోటో)

తనకల్లు, జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని గందోడివారిపల్లికి చెందిన డివిఎంసి మెంబర్ ఆరుద్ర శ్రీనివాసులు శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆరుద్ర శ్రీనివాసులు సత్యసాయి జిల్లా ఎస్‌సి, ఎస్‌టి జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీ సభ్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగిగా, పొల్యూషన్ అండ్ కంట్రోల్ సూపరింటెండెంట్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ఆయన ఎస్‌సి, ఎస్‌టి జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీ సభ్యులుగా పని చేస్తూ ప్రజలకు అందుబాటులో వుంటూ ఆయన కర్తవ్యాన్ని నెరవేరుస్తూ అందరిని అప్యాయతతో పలకరిస్తూ అభిమానం సంపాదించుకున్నాడు. ఆరుద్ర శ్రీనివాసులు గుండెపోటుతో మరణించడం బాధాకరమని అధికారులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి మీకు మేము అండగా వుంటామని వారు భరోసా ఇచ్చారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం



విరాళం అందచేస్తున్న కావడి ప్రవీణ్‌కుమార్

తనకల్లు, జూలై 12 ప్రభాతవార్త

మండలంలోని బాలసముద్రం గ్రామం కొక్కంటి క్రాస్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు తనకల్లు మండలం తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్‌కుమార్ శనివారం 10 వేల రూపాయల విరాళాన్ని అంబేద్కర్ విగ్రహం కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా కావడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచారన్నారు. అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టి, తన ప్రజ్ఞా వైభవాలతో, స్వయం కృషితో, అత్యుత్తమ స్థానాన్ని అలంకరించిన మహామనిషి, గొప్ప మానవతావాది, మహోన్నత విద్యావేత్త, మేధావి, తాత్వికుడు, గొప్ప దేశభక్తుడన్నారు. ప్రపంచ రాజ్యాంగ చరిత్రలన్నింటినీ ఆవలోకించి భారతదేశానికి అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన మహనీయుడన్నారు. దేశంలో అణగారిన వర్గాల హక్కుల పోరాటంలో ముందుండి వారి హక్కులను కాపాడారని ఆయన తెలియచేశారు.

